ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.29.04.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్, ఫ్రాన్స్ తో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది.
2. 2025 సంవత్సరానికి 71 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను ప్రదానం చేశారు.
3. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో రోజుకు ఒక బిలియన్ UPI లావాదేవీల లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న జైపూర్‌లో జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

-----------------------------

**REV EVE. INDO-FRANCE RAFALE**

26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి మన దేశం, ఫ్రాన్స్ తో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఫ్రాన్స్ సాయుధ దళాల శాఖ మంత్రి సెబాస్టియన్ లెకోర్ను ను...

అంతర్-ప్రభుత్వ ఒప్పందం (IGA)పై సంతకం చేశారు. 26 రాఫెల్ మెరైన్ విమానాలలో 22 సింగిల్ సీటర్ నాలుగు డబుల్ సీటర్‌గా ఉంటాయి. వీటిని భారత నావికాదళం అవసరాలకు అనుగుణంగా రూపొందించి తయారు చేస్తారు. ఈ విమానాల డెలివరీ 2030 నాటికి పూర్తవుతుంది. ఈ ఒప్పందం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు వేలాది ఉద్యోగాలు, ఆదాయాన్ని సృష్టిస్తుందని భావిస్తున్నారు. రాఫెల్ మెరైన్ విమానాల ప్రవేశంతో, నేవీ బలం ఎన్నో రెట్లు పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ యుద్ధ విమానాలను INS విక్రమాదిత్య, INS విక్రాంత్ వంటి విమాన వాహక నౌకలలో మోహరిస్తారు. రాఫెల్ పోరాట విమానంలో అధునాతన ఆయుధ వ్యవస్థలు, క్షిపణులు పొదిగి ఉంటాయి.

**NSD**

-----------------------

**EVE.PADMA AWARDS**

2025 సంవత్సరానికి 71 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను ప్రదానం చేశారు. నలుగురికి పద్మ విభూషణ్, 10 మందికి పద్మ భూషణ్, 57 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్ లో నిన్న సాయంత్రం జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ లో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలాజిస్ట్ డి నాగేశ్వర్ రెడ్డికి, డాక్టర్ లక్ష్మీనారాయణ సుబ్రమణ్యానికి, వైద్య, కళా రంగాలలో చేసిన కృషికి, మరణానంతరం ఎం.టి. వాసుదేవన్ నాయర్, ఒసాము సుజుకిలకు పద్మ విభూషణ్ అవార్డులు ప్రదానం చేశారు. పద్మ భూషణ్ అవార్డు పొందిన వారిలో ప్రముఖ తెలుగు నటుడు నందమూరి బాలకృష్ణ, దర్శక నిర్మాత శేఖర్ కపూర్, భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్ శ్రీజేష్ పి.ఆర్ కి, మరణానంతరం

బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోడీకి అవార్డులు ప్రదానం చేశారు. పద్మశ్రీ అవార్డు పొందిన వారిలో క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్, మాజీ ఎస్‌బిఐ చైర్మన్ అరుంధతి భట్టాచార్య, స్టీఫెన్ నాప్, రోను మజుందార్, శాస్త్రీయ సంగీత గాయకులు డాక్టర్ కె. ఓమన్‌కుట్టి అమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోది, హోంమంత్రి అమిత్ షాతో సహా కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

**NSD**

------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**NIRMALA-UPI**

రాబోయే రెండు మూడు సంవత్సరాలలో రోజుకు ఒక బిలియన్ UPI లావాదేవీల లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (UPI) పర్యావరణ వ్యవస్థ పురోగతిని ఆర్థిక మంత్రి నిన్న న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ, రిజర్వ్ బ్యాంక్, భారత నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**NSD**

-----------------------

**SHIVRAJ- MEETINGS**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న న్యూఢిల్లీలో దేశవ్యాప్తంగా ఉన్న 731 కృషి విజ్ఞాన కేంద్రాల (KVK)తో దృశ్య మాద్యమం ద్వారా సంభాషణ జరిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ప్రచార రూపంలో పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయం ఒక విస్తారమైన రంగం అని, జనాభాలో దాదాపు 45 శాతం మంది వ్యవసాయంతో ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉన్నారని తెలిపారు. దేశ GDPలో దాదాపు 18 శాతం వ్యవసాయ రంగం నుండి వస్తుందని, ఈ విస్తారమైన పాత్రను మరింత బలోపేతం చేయడానికి మనం నిరంతరం ప్రభావవంతమైన ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

**NSD**

-----------------------

**CHAR DHAM YATRA**

రేపటి నుంచి ప్రారంభంకానున్న చార్ ధామ్ యాత్ర  ఏర్పాట్లను సమీక్షించడానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా న్యాయాధికారులతో సమావేశం నిర్వహించారు. మే 2వ తేదీ నుండి భక్తులు కేదార్‌నాథ్ ధామ్‌లో బాబా కేదార్ దర్శనం చేసుకోవచ్చని ధామి సామాజిక మాద్యమంలో తెలిపారు. 2025చార్ ధామ్ యాత్ర  కోసం రిజిస్ట్రేషన్ కూడా నిన్నటి నుండి ప్రారంభమైంది. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు విదేశీయుల

కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా, 20 ఉచిత రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్ బద్రీనాథ్ పవిత్ర స్థలాలకు వేలాది మందిని ఆకర్షించే వార్షిక తీర్థయాత్రకు వచ్చే భక్తుల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. చార్ ధామ్ యాత్ర మార్గంలో రాష్ట్రంలో ఇతర చోట్ల భద్రతను కట్టుదిట్టం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు.

**NSD**

-----------------------

**DEFENCE COMMITTEE**

బిజెపి ఎంపి రాధా మోహన్ సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో నిన్న దేశ రక్షణపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, "పునరావాస విధానాలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, మాజీ సైనికులకు మార్గాల సమీక్ష" అనే అంశంపై జరిగిన పరిశీలనకు సంబంధించి రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధుల నుండి కమిటీ మౌఖిక సాక్ష్యాలను తీసుకుంది. ఈ సమావేశం ప్రారంభించే ముందు కమిటీ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి, ఖండించిందని రాధా మోహన్ సింగ్ ఒక సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు. బాధితులు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కమిటీ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, లుంబరామ్ చౌదరితో సహా ఇతర సభ్యులు హాజరయ్యారు.

**NSD**

----------------------

**JITENDRA-HINDI**

ప్రభుత్వ కార్యనిర్వహణలో హిందీ భాషను ప్రోత్సహించడం కేవలం కొన్ని విభాగాల బాధ్యత మాత్రమే కాదని, మొత్తం సమాజం సమిష్టి కర్తవ్యమని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ నిర్వహించిన హిందీ సలాహ్కార్ సమితి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. హిందీ వాడకాన్ని విస్తృతపరచడంలో గణనీయమైన పురోగతి సాధించామని జితేంద్ర సింగ్ అన్నారు. హిందీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తూ అనేక దీర్ఘకాల అంతరాలను తొలగించిందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

----------------------

**IMD-WEATHER**

నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, అస్సాం, ఒడిశా, మేఘాలయలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) పేర్కొంది. రాబోయే 5 రోజుల్లో దేశ ఈశాన్య ప్రాంతంలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని సూచించింది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో ఈ రోజు వేడిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**IPL**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్ జట్టు నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 15.5 ఓవర్లలో రెండు వికెట్లకు 212 పరుగులు చేసింది. 38 బంతుల్లో 101 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 209 పరుగులు చేసింది. కాగా ఈరోజు, న్యూఢిల్లీలో జరిగే మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-----------------------

**SCINDIA-GYAN POST**

దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల ద్వారా పుస్తకాలు, అధ్యయన సామగ్రిని సరసమైన ధరలకు సరఫరా చేయడానికి వీలు కల్పించే జ్ఞాన్ పోస్ట్ సేవను కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నిన్న ప్రారంభించారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.... అధ్యయన సామాగ్రి, వనరులు అందుబాటు ధరల్లో ఉండాలనే అభిప్రాయంతో జ్ఞాన్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జ్ఞాన్ పోస్ట్ కింద సరఫరా చేసే పుస్తకాలు ట్రాక్ చేయదగిన రవాణా

సదుపాయంతో పంపిస్తారని చెప్పారు. మే 1వ తేదీ నుండి ఈ సేవలు అమలులోకి వస్తాయని జ్యోతిరాధిత్య సింధియా తెలిపారు.

**NSD**

----------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**SHUKLA** **MP-I**
**29.04.2025**

**CHAR DHAM YATRA**

Uttrakhand Chief Minister Pushkar Singh Dhami held a meeting with district magistrates from across the state to review the arrangements for the Char Dham Yatra 2025, which is scheduled to begin tomorrow. In a social media post, Mr Dhami said, devotees will be able to have darshan of Baba Kedar at Kedarnath Dham from the 2nd of May. The registration for Char Dham Yatra 2025 also began yesterday. Special counters are being set up for specially-abled individuals, senior citizens, and foreign nationals. Moreover, 20 free registration counters have been established. Uttarakhand government has made elaborate arrangements to manage the influx of devotees for the annual pilgrimage, which draws thousands to the sacred sites of Yamunotri, Gangotri, Kedarnath, and Badrinath. Chief Minister has issued instructions to tighten security in view of the Char Dham Yatra and even otherwise in the state.

**ANI/DD NEWS/0548**

**SHUKLA MP-I**

**29.04.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall conditions over Nagaland, Manipur, Mizoram, Tripura, Assam, Odisha and Meghalaya today. The met department predicted fairly widespread to widespread light to moderate rainfall accompanied with thunderstorm, lightning and gusty winds over Northeast India during the next 5 days. The weather man said that heat wave conditions are expected at isolated places over Haryana, Chandigarh, Delhi, Punjab, Himachal Pradesh, West Rajasthan, Jammu Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad today.

**CB/SAKLEN/0436**

**SHUKLA MP-II**

**29.04.2025**

**IPL**

In IPL T20 Cricket, Vaibhav Suryavanshi's historic century, alongside Yashasvi Jaiswal's unbeaten 70 saw Rajasthan Royals register an emphatic eight-wicket victory over Gujarat Titans at the Sawai Mansingh Stadium in Jaipur last night. Chasing a target of 210 runs set by Gujarat Titans, Rajasthan Royals scored 212 runs for two wickets in the 15.5 overs. Vaibhav Suryavanshi, who scored 101 runs in 38 balls was declared Player of the Match. Suryavanshi's 101-run innings, saw him surpassed Manish Pandey, Rishabh Pant and Devdutt Padikkal to shatter the record of the youngest centurion in tournament history as he did it at the age of 14 years 32 days. It is also the second fastest century in the tournament, behind only Chris Gayle who did it in 30 deliveries, and the fastest century by an Indian, surpassing Yusuf Pathan's record of 37 deliveries.

Earlier, hosts Royals won the toss and opted to bowl first. Batting first, Gujarat Titans made 209 for four wickets in the stipulated twenty overs. For Gujarat Titans, skipper Shubman Gill was the highest scorer with 84 runs while Jos Buttler made unbeaten 50 runs and Sai Sudharsan scored valuable 39 runs. For Rajasthan Royals, Maheesh Theekshana scalped two wickets while Jofra Archer and Sandeep Sharma took a wicket

each. For Gujarat Titans, Prasidh Krishna and Rashid Khan took a wicket each.

Today, Delhi Capitals will face Kolkata Knight Riders in New Delhi at 7.30 PM.

**CB/CB/CRICBUZZ/0413**

**SHUKLA MP-I**
**29.04.2025**
**SHIVRAJ- MEETINGS**

Union Minister of Agriculture, Farmers Welfare and Rural Development Shivraj Singh Chouhan held a virtual dialogue with all the 731 Krishi Vigyan Kendras (KVKs) across the country in New Delhi yesterday. In his address, Mr. Chauhan stressed that there is a need to work in a campaign format for the development of the agriculture sector. He said that agriculture is a vast sector. Directly about 45 percent of the population is associated with agriculture and about 18 percent of the country's GDP comes from the agriculture sector. The Minister said that we will have to make continuous and effective efforts to further strengthen this vast role.

Addressing the Krishi Vigyan Kendra (KVK) heads, the Minister highlighted the importance of capacity building training for farmers. He said that the country's farmers will become self-reliant and empowered through good training and awareness. Mr. Chauhan also shared ideas about taking new initiatives to work by linking soil health cards and farmer awareness. He asked the farmers to work further in the direction of farming by giving proper advisory according to the balanced use of fertilizers to maintain the quality of the soil.

The Minister also held a weekly review meeting on the progress of the agriculture sector at Krishi Bhavan, New Delhi. Mr. Chouhan also held a meeting with the officials of NAFED and National Horticulture Board. In the meeting, Mr. Chauhan inquired from officials about the status of crop harvesting, sowing, procurement, availability of fertilizers, manure-seeds, weather and water reservoirs for irrigation. In view of the possibility of good production of various crops, the Minister directed the officials to make such arrangements that not only the farmers benefit but the crops are also purchased in full.

**CB/RAHISUDDIEN/0343**

**GAURAV** **EP-I**
**28.04.2025**

**NIRMALA-UPI**

Union Finance Minister Nirmala Sitharaman has underscored the need to achieve the target of one billion UPI transactions per day within the next two to three years. She has stressed the importance of accelerating the internationalization of UPI with the development of interoperable frameworks. The Finance Minister today chaired a meeting in New Delhi to review various aspects and the way ahead for the Unified Payments Interface (UPI) ecosystem. The meeting was attended by senior officials from the Finance Ministry, Reserve Bank of India, and National Payments Corporation of India.

The Finance Minister encouraged officials to intensify efforts to onboard more users and merchants onto the UPI platform to broaden its reach and impact. She also asked all stakeholders to work collaboratively to address infrastructure gaps, enhance the end-user experience, and improve cybersecurity architecture. The Union Finance Minister directed the National Payments Corporation of India to reinforce UPI's robustness and prevent future disruptions.

According to the Finance Ministry, UPI is witnessing significant growth. From the financial year 2019-20 to 2024-25, UPI transactions registered a compound annual growth rate of 72 percent. Around 26 crore new users and 5.5 crore new merchants have been successfully onboarded onto the UPI platform between the financial years 2021-22 and 2024-25. UPI now has approximately 45 crore active users. In the last financial year, UPI transactions amounted to 261 lakh crore rupees, registering a 30 percent year-on-year growth.

**<><><> Bhupendra/2052 HRS**

**GAURAV** **EP-I**
**28.04.2025**
**JITENDRA-HINDI**

Union Minister Jitendra Singh emphasized that the promotion of the Hindi language in government work is not solely the responsibility of a few

departments, but a collective duty of society as a whole. He made these remarks while addressing a meeting of the Hindi Salahkar Samiti, organized by the Ministry of Personnel, Public Grievances, and Pensions, in New Delhi today. Mr. Singh highlighted the significant progress made in expanding the use of Hindi but also stressed that sustained efforts from all stakeholders are crucial to realizing the broader vision. The Minister further noted that the government's commitment to promoting Hindi had helped bridge several longstanding gaps. He pointed out that, historically, despite being the mother tongue for many, Hindi had not received the formal recognition in official communication that it rightfully deserved.

**SAKLEN/2034 HRS**

**GAURAV EP-I**
**28.04.2025**
**DEFENCE COMMITTEE**

A meeting of the Parliamentary Standing Committee on Defence was held in New Delhi today, under the chairmanship of BJP MP Radha Mohan Singh. During the meeting, the Committee took oral evidence from the representatives of the Ministry of Defence in connection with the examination of the subject titled "A Review of the Resettlement Policies, Healthcare Facilities, and Avenues for Ex-servicemen."

In a social media post, Radha Mohan Singh said that before the commencement of the proceedings, the Committee expressed deep anguish and condemned the recent dastardly terrorist attack in Pahalgam, Jammu and Kashmir. The members of the Committee also observed two minutes of silence to express solidarity with the victims and their bereaved families. Other members of the Committee, including Leader of the Opposition in the Lok Sabha Rahul Gandhi and Lumbaram Choudhary, were present.

**<><>RAHISUDDIEN/ANAND/2025 HRS**

**GAURAV DP-I 28.04.2025**
**REV EVE. INDO-FRANCE RAFALE**

India today signed a defence deal with France to procure 26 Rafale Marine fighter aircrafts. The Inter-Governmental Agreement (IGA) was signed by Defence Minister Rajnath Singh and Minister of Armed Forces of France Sebastien Lecornu in New Delhi. Out of 26 Rafale Marine aircrafts, 22 will be single seater and four double seater and these will be designed and prepared as per the requirement of the Indian Navy. The delivery of

these aircraft would be completed by 2030. The signed copies of the agreement, aircraft package supply protocol and weapons package supply protocol were exchanged by Indian and French officials in the presence of Defence Secretary Rajesh Kumar Singh at Nausena Bhawan, New Delhi. More from our correspondent:

**(VC-Bhupendra Singh)**

***The agreement includes training, simulator, associated equipment, weapons and performance-based logistics. It also includes additional equipment for the existing Rafale fleet of the Indian Air Force. The agreement will facilitate transfer of technology for integration of indigenous weapons in the country and setting up of production facilities for Rafale Fuselage as well as Maintenance, Repair and Overhaul facilities for aircraft engine, sensors and weapons. The deal is expected to generate thousands of jobs and revenue for Micro, Small and Medium Enterprises. With the induction of Rafale Marine aircrafts, the strength of the Navy will increase manifold and these fighter aircraft will be deployed in aircraft carriers like INS Vikramaditya and INS Vikrant. Rafale will be equipped with advanced weapon systems and missiles. Manufactured by France's Dassault Aviation, the Rafale-Marine is a carrier-borne combat-ready aircraft with proven operational capabilities in maritime environments. Bhupendra Singh, Akashwani News, Delhi.***

**<><><> Bhupendra/Diwaker/2020 HRS**

**GAURAV** **EP-I**
**28.04.2025**
**EVE.PADMA AWARDS**

President Droupadi Murmu today conferred upon Padma Awards to 71 eminent personalities for the year 2025 at the first Civil Investiture Ceremony held at Rashtrapati Bhavan in New Delhi. Of them four were confered with Padma Vibhushan, 10 with Padma Bhushan and 57 personalities were confered with Padma Shri.

D Nageshwar Reddy, Dr Lakshminarayana Subramaniam, were confered with Padma Vibhushan for their contribution in medicine and art field respectively, while M. T. Vasudevan Nair and Osamu Suzuki and

honoured with Padma Vibhushan posthumously. Among those honoured with Padma Bhushan are Nandamuri Balakrishna, Shekhar Kapur, former Indian Hockey team captain Sreejesh P R, while former deputy Chief Minister of Bihar Sushil Kumar Modi was confered posthumously. Those honoured with Padma Shri include Cricketer Ravichandran Ashwin, Former SBI Chairman Arundhati Bhattacharya, Stephen Knapp, Ronu Majumdar, and classic vocalist Dr. K Omankutty Amma. On the occasion, Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Union Ministers including Amit Shah and other dignitaries were present. The awards are given in various disciplines and fields of activities including art, social work, public affairs, science and engineering, trade and industry, medicine, literature and education, sports, and civil service.

Talking Exclusively to Akashvani News, recipient of Padam Shri Award and Former SBI chairman Arundhati Bhattacharya said that she achieved this honour for her role in expanding the Jandhan scheme. **BYTE-ARUNDHATI BHATTACHARYA [IN GNR MAIL]**

Another awardee Ronu Majumdar who also recieved Padma Shri in the field of art, expressed his gratitude to the Government of India saying that his work and dedication has been recognised. **BYTE-RONU MAJUMDAR [IN GNR MAIL]**

Carnatic Vocalist Dr. K Omankutty Amma got the Padma Shri award for her contribution in the field of art. She recalled her days, working with All India Radio and expressed the public broadcaster's contribution in shaping her career. **BYTE-Dr. K Omankutty Amma [IN GNR MAIL]**

American Author, Stephen Knapp were also among the 71 people who received Padma awards this year. Talking to Akashvani News, He thanked government for recognising his work. **BYTE-STEPHEN KNAPP (IN GNR MAIL)**

**ANAND/SAKLEN/2011 HRS**